## ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ

పత్రికా ప్రకటన తేది.30-07-2024

## గంజాయి కేసులలో మరో 17 మంది నిందితులను అరెస్ట్ చేసిన ఎన్.టి.ఆర్.జిల్లా "యాంటి నార్కోటిక్ సెల్" మరియు లా& ఆర్డర్ బృందాలు.

నిందితుల వద్ద నుండి సుమారు 46 కె.జి.ల గంజాయి స్వాధీనం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర డి.జి.పి. శ్రీ ద్వారకాతిరుమలరావు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు పటిష్టమైన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ పర్యవేక్షణలో పోలీస్ కమీషనరేట్ పరిధిలో సిటి టాస్క్ ఫోర్సు మరియు లా & ఆర్డర్ పోలీసులు గంజాయి రవాణా, విక్రయం, కొనుగోలు, సరఫరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం మరియు గతంలో పలు అక్రమ మాదకద్రవ్యాల కేసులలో అరెస్ట్ కాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. "యాంటి నార్కోటిక్ సెల్" ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు ఈ ప్రత్యేక బృందాలు గంజాయి విక్రయించే మరియు తరలించే వారిపై 28 కేసులు నమోదు చేసి 77 మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 185 కె.జి.ల గంజాయిని స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ క్రమంలో "యాంటి నార్కోటిక్ సెల్" మరియు లా& ఆర్డర్ బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు నగరంలోని వివిధ ప్రదేశాలలో అనుమానంగా తిరుగుతున్న 17 మందిని అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు 46 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

నిందితుల వివరాలు:

**గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం154/2024 NDPS Act కేసులో**

1. విజయవాడ అయోధ్యానగర్ కు చెందిన రౌడీ షీటర్ మల్లపోలు శివ నాగ మహేష్ (26 సం.)

2. విజయవాడ సత్యనారాయణ పురంకి చెందిన ధూళి వెంకటేష్ (23 సం.)

3. విజయవాడ సింగ్ నగర్ కి చెందిన జజ్జనం నరేష్ @ మెకానిక్ నరేష్ (25 సం.)

4. గుంటూరు జిల్లా, మంగళగిరికి చెందిన దిన్తకుర్తి వెంకంరాజు @ నాని (24 సం.)

5. విజయవాడ క్రీస్తురాజపురం ఏరియాకు చెందిన శీలం చరణ్ (22 సం.)

6. విశాఖపట్నం కొయ్యూరు కు చెందిన పోలేజి సాయి (22 సం.)

<u>పటమట పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం.590/2024 NDPS Act కేసులో</u>

7. కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన వానం అరవింద్ @ ఆర్వి(25 సం.)

8. కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన సైయ్యాద్ అలీం @అలీ (30 సం.)

9. కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన రౌడీ షీటర్ కొమ్మూరు సాయి కిరణ్ (25 సం.)

10. కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన కోట నాగ దుర్గా ప్రసాద్ (35 సం.)

11. కృష్ణా జిల్లా , మండవల్లికి చెందిన కొండూరి సాయి బాబు @ సాయి (32 సం.)

12. కృష్ణా జిల్లా , మండవల్లికి చెందిన కమ్మగంటి నిఖిల్ (20 సం.)

13. విశాఖపట్నం కొయ్యూరు కు చెందిన కాకాని దేవరాజు @ పండు (28 సం.)

14. కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన ఒక జువైనల్ ముద్దాయి

టూ టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం330/2024 NDPS Act కేసులో

15. విజయవాడ కొత్తపేట కు చెందిన పిల్లా సాయి కుమార్ @ కలుపుకొట్టు నాని (23 సం.)

<u>**భవానిపురం పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం.454/2024 NDPS Act కేసులో**</u>

16. విజయవాడ జక్కంపూడికి చెందిన కుంటముల్ పవన్ కళ్యాన్ (20 సం.)

17. విజయవాడ చిట్టినగర్ కు చెందిన ఒక జువైనల్ ముద్దాయి

వీరందరూ వేరు వేరు మార్గాల ద్వారా గంజాయికి అలవాటు పడి, సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి వాటిని విజయవాడలోని పలు ప్రాంతాలలోని యువకులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు.

వీరిలో గంజాయి సరఫరా చేయడంలో కీలక వ్యక్తులు అయిన విశాఖపట్నం కొయ్యూరు మండలం డౌనూరు గ్రామానికి చెందిన పోలేజి సాయి (22 సం.) మరియు విశాఖపట్నం కొయ్యూరు గుమ్మడి వారిపాలెంకు చెందిన కాకాని దేవరాజు @ పండు (28 సం.) సులభంగా డబ్బులు సంపాదించాలానే ఉద్దేశంతో విశాఖపట్నం ఏజెన్సీ గ్రామాలలోని కొందరు గిరిజనుల వద్ద నుండి గంజాయిని తక్కువ డబ్బులాకు సేకరించి వాటిని అధిక డబ్బులకు విజయవాడ తదితర ప్రాంతాల వారికి  అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.  ఈ కేసులలో నిందితులైన మరికొందరు పరారీలో ఉన్నారు.

- ప్రజలందరూ మీ పరిసర ప్రాంతాలలో ఏమైనా గంజాయి సాగు, మత్తుపదార్థాలను రవాణా, విక్రయించడం మరియు  సేవించడం వాటికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింది తెలిపిన ప్రత్యేక నెంబర్ మరియు  Mail.ID ల ద్వారా నార్కోటిక్ సెల్ పోలీస్ వారికి తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడును. నెంబర్: 9121162475
- Mail.ID: antinarcoticcell@vza.appolice.gov.in